31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 10 డిసెంబర్ 2025 | పేజీలు : 8

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

◆రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని
◆పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్




చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 09 : పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో మంగళ వారం వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,అడిషనల్ కలెక్టర్ 2లో

### తెలంగాణను ఆర్థిక ప్రగతిలో నిలిపెందుకే

# రైసింగ్ గ్లోబల్ సమ్మిట్

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 9 : తెలంగాణ చైతన్యవంతమైన ఒక యువ రాష్ట్రమని,ఇది ఎప్పుడూ సమ్మిళితమైన అభివ ృద్ధిని విశ్వసిస్తుందని, సమాజంలోని అన్ని వర్గాలు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీలు, వికలాంగులు, వ ృద్ధులు, ట్రాన్స్ జెండర్, జనాభాలోని గణనీయ భాగమైన అన్ని ఇతర వర్గాలను కలుపుకొని వెళ్ళడం ద్వారానే నేటి ఈ ప్రగతి సాధించబడిందని నిజమైన అభివ ృద్ధి కేవలం ఆర్థిక సూచికల ద్వారానే కాకుండా ఈ వర్గాలు సామాజికంగా,ఆర్థికంగా ఎంతవరకుఅభివ ృద్ధిచెందాయో మానవీయ కోణంలో కొలవబడా లని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న రైసింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు.భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నపుడు,ప్రతి పౌరునికి విద్య, నైపుణ్యాలు,గౌరవం మరియు స్థిరమైన జీవనోసాధి లభించేవిధంగా విజన్ 2027 అనే దార్శనికతని రూపొందిం చడానికి పై ఆలోచన మాకు స్ఫూర్తి నిచ్చింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మేము సమానత్వం, ప్రాప్యత, డిజిటల్ పరివర్తన, అవసరమైన మద్దతు ను అందించడం పై ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నామని తెలిపారు.ప్రతి పౌరుడు గౌరవం,వివక్ష లేని జీవితానికి అర్హుడు అనే సాధారణ నమ్మకం పైమా విజన్ 2047 నిర్మించబడిందని తెలంగాణ రాష్ట్రం సమ్మిళిత అభివృద్ధికి జాతీయ నమూనాగా మారాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.ఇక్కడ అభివృద్ధి పంచుకోబడుతుంది, న్యాయం హామీ గా ఇవ్వబడు తుంది, ప్రగతిని కొద్దిమందికి మాత్రమే కాకుండా అందరూ సమంగా చేసుకుంటారన్నారు.తెలంగాణ సంక్షేమ విజన్ ను సాధించడానికి ఉన్న అన్ని మార్గాలపై వక్తలు అందరూ చర్చించి, వాటిని అమలు చేసి విధానాలను సూచించాలని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికలు

◆5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం
◆కరీంనగర్ రూరల్ డివిజన్‌లోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు



చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9 : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 11, 2025న జరగనున్న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(BNSS) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, మరియు రామడుగు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది.ఈ ఉత్తర్వులు 09-12-2025 మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుండి తేదీ: 11-12-2025 గురువారం రాత్రి 11:59 గంటలవరకు అమలులో ఉంటాయి.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌస్ఆలం హెచ్చగారించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-జాప్యం చేస్తే... రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదు
-టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య




చురకలు విలేఖరి,మేడ్చల్, డిసెంబర్ 09 : జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరఘషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది 2లో

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 9 : జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు.అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి.రాజగౌడ్, ఎలక్షన్ అబ్జర్వర్లు,జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు.ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు 1406 ఇతర పోలింగ్ అధికారులు 2005 (ఓపివో) లను మొదటి విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు. నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.

## డిప్యూటీ డిఎంహెచ్ఓకు సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల,డిసెంబర్ 9 :** ఇటీవలే డిప్యూటీ డిఎంహెచ్ఓ గా పదోన్నతి పొందిన డా. ముస్కు జైపాల్ రెడ్డిని మంగళవారం టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, టీజీవో కోశాధికారి గణేష్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎనుగంటి రాజేశం,కార్యదర్శి కుతుబుద్దీన్,టెఎన్జీట జిల్లా నాయకులు ఎండి. మహమూద్,రవీందర్,సుగుణాకర్,ఎఎంఓ సత్యనారాయణ, భువనేశ్వర్ శ్రీధర్ శ్రీనివాస్,శ్యాంసుందర్,రాం కుమార్, శ్రీనివాస్, మురళీధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**




**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 9 :** తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి స్థానిక నాయకులతో కలసి కేకు కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర హామీని నిలబెట్టుకున్న నాయకురాలు సోనియాగాంధీ అని, దేశ ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా దేశ హితాన్ని దృష్టిలో ఉంచుకొని డా.మన్మోహన్ సింగ్ ను ప్రధాని చేశారని గుర్తు చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రస్థానానికి తీసుకెళ్లడంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని, తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ద్వారా విదేశీ పెట్టుబడులు తీసుకరావడంలో సీఎం ప్రత్యేకంగా శ్రమిస్తున్నారన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**అశ్విని తానాజీ వాకడే, పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందరరేగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించనున్న మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు.ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు.

**మొదటి విడత ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నాం : జిల్లా కలెక్టర్**

కరీంనగర్ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పూర్తి సంసిద్ధతతో ఉన్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సంఘం కమిషనర్ కు వివరించారు. వీడియో కానారేన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం, పోలీసు శాఖ పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.మొదటి విడతలో గంగాధర, చొప్పదండి, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ (5 ) మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఈ 5 మండలాల్లోని 92 గ్రామ పంచాయతీలకు గాను, మొత్తం 866 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ (ప్రిసైడింగ్ ఆఫీసర్లు), ఏపీఓ (అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు), ఇతర అధికారులకు శిక్షణ పూర్తయిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రిని సంబంధిత ఎంపీడీఓలకు ఇప్పటికే అందజేశామని అన్నారు. మొదటి విడత ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించే సిబ్బంది చివరి ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలీసు శాఖ తరపున అవసరమైన అన్ని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సరిపడా భద్రత, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేశామని సీపీ తెలిపారు. రూట్ మొబైల్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను కేటాయించామన్నారు.ఎన్నికలు జరిగే 5 మండలాల్లో సమాచారం వేగంగా చేరవేసేందుకు వీలుగా, వైర్ లెస్ కమ్యూనికేషన్ కోసం అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేశామని, పూర్తి సంసిద్ధంగా ఉన్నామని సీపీ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘం అధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర



పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు.ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు.ఫెడరేషన్ ఎంతో మంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులి పలుపుల ఆనందం మాట్లాడుతూ, కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో- కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో- కన్వీనర్ ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ,స్థానిక జర్నలిస్టుల సంక్షే మం కోసం తాను సహాయం చేస్తా నని హామీ ఇచ్చారు.ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజుగౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్య దర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మూడవవిడత అభ్యర్థుల తుది జాబిత, గుర్తుల కేటాయింపు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 9 :** మూడవ విడత పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల తుది జాబిత,గుర్తుల కేటాయింపు మంగళవారం సాయంత్రం ప్రకరించడంతో బరిలో నిలిచే అభ్యర్థుల ప్రచారం బుధవారం నుండి హెూరెత్త నుంది.ధర్మపురి శాసనసభ నియోజకవర్గం ధర్మపురి,గొల్లపల్లి, వెల్గటూర్,బుగ్గారం, పెగడపల్లి, ఎండపల్లి మండలాల్లో సర్పంచ్ ఎన్నికలు మూడవ విడతలో జరుగుతున్న విషయం తెలిసిందే, రాజకీ య పార్టీల గుర్తుతో సంబంధం లేకుండా సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నప్పటికి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం పలు రాజకీయ పార్టీలు, పోటీచేసే ఆశావహులు పార్టీల మద్దతుతో బరిలో దిగుతుండగా గ్రామాల్లో పట్టున్న కొంతమంది ఆశావహులు పోటీలో నిలిచి తమ సత్తా చాటుకునేందుకు సిద్ధమాయ్యారు.ఎవరు సర్పంచ్ గా గెలిస్తే గ్రామాభివ ృద్ధి జరుగు తుందో వారిని గ్రామప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు ద్వారా ఓ మంచి వ్యక్తిని గెలిపించుకోవాలనే ఉద్దేశంతో సర్పంచ్ ఎన్నికలు రాజకీయ పార్టీ గుర్తులకు సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తు న్నప్పటికి రాజకీయ పార్టీల ప్రమేయం సర్పంచ్ ఎన్నికల్లో కొట్టొచ్చినట్లు కనబడుతుంది. గ్రామ సర్పంచ్ గా గెలువగానే వారు ఏదో ఒక రాజకీయ పార్టీలో చేరిపోయి ఎన్నికల్లో ఖర్చుచేసిన సొమ్ముతో పాటు సంపాదన రాబట్టుకోవడం కోసమే కాలం వెళ్ళబుచ్చడం పరిపాటిగా మారింది. ఎన్నికలు ఎలా జరిగినా అపార్టీ, ఈ పార్టీ అభ్యర్థులే కావడం విచ్చలవిడిగాడబ్బు,మద్యంపంచి ఎన్నికల్లో గెలవడంతోఎవరిగెలిస్తే ఏముంది అనే చందంగా ప్రజలు మద్యం,డబ్బుల పంచేవారికే ఓట్లు వేయడంతో ఎక్కువశాతం వారే సర్పంచులుగా గెలిచే పరిస్థితి నెలకొంది.సర్పంచ్



ఎన్నికల్లో ఖర్చుచేసినసొమ్ములు తిరిగి కూడబెట్టుకోవడానికేతప్ప ప్రజా సమస్యలు,గ్రామ అభివ ృద్ధి గురించి ఏం పట్టించుకుంటాడని తెలిసికూడా ప్రజలు డబ్బులు మద్యం పంచిన వారినే ఎన్ను కోవడంతో గ్రామాల్లో విద్యాధికులు,డబ్బులు ఖర్చుచేయలేని పరిస్థితిలో గ్రామాభివృ ద్ధికి తొడ్పడి సేవలు అందించాలనే ధృ కృతం ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఉంది. ఇదిలా వుంటే గత రెండేళ్లుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించక పోవడం, బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాలని చేసిన ప్రభుత్వప్రక్రియ విఫలం కావడం ,కోర్టుల వల్ల జాప్యం కావడం,చివరికి యధావిదిగా పాతపద్ధతితోనే ఎన్నికల నిర్వహణ చేపట్టడం తో రిజర్వేషన్లు మారిపోవడం ఆశావహుల్లో నైరాశ్యం ఏర్పడ దంతో పాటు,ఎలక్షన్ కమిషన్ ఈనెల26న, ఎన్నికల నోటిఫి కేషన్ ఇచ్చి27న మొదటి విడత 30న,రెండవ, డిసెంబర్ 3న మూడవ విడత నామినేషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టి స్వల్ప వ్యవదితో సర్పంచు ఎన్నికలకు వెళ్లడంతో పోటీచేసే ఆశావహులు నామినేషన్‌కు కావలసిన పత్రాల తయారికి,ప్రజలను కలిసి మద్దతుకోసం ఊరుకులు పరుగులు పెట్టారు.మొత్తానికి నేటితో రాష్ట్రంలో మూడువిడత నామినేషన్ల ప్రక్రియముగియడం ఎన్నికలబరిలోనున్నఅభ్యర్థులు ప్రజాక్షేత్రంలో ఓట్లకోసం ప్రచారం చేయడానికి సన్నద్ధమయ్యారు.డబ్బు, మద్యం అన్నిరకాల అస్త్రశస్త్రాలను ఉపయోగించి ప్రజల మద్దతు కూడగట్టెందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మొత్తానికి బుధవారం నుండి తమకు కేటాయించిన గుర్తుల తో పాటు అన్ని రకాల ప్రచార సాధానాలతో ముందుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. మూడవ విడత ఎన్నికల బరిలో నిలిచిన వారిలో గెలుపు ఓటమి ఈనెల 17 న తెలనుంది.

# 60 ఏళ్ల ఆకాంక్షను సాకారం చేసిన సోనియాగాంధీ

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 9 :** కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిన ఉక్కు సంకల్పంతో 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియాగాంధీ అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టు కుంటు న్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని, రైతన్నలను రుణ విముక్తులు చేశామని అన్నారు. 2009 డిసెంబర్ 9న అప్పటి యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, హెూంమంత్రి పి.చిదంబరం నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఎలా ప్రారంభమైందో అని ఆయన గుర్తు చేశారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల దశాబ్దాల కోరికను, ఆకాంక్షను సాకారం చేసి, తెలంగాణ ప్రజలకు ఒక తల్లిగా, మనది తెలంగాణ రాష్ట్రమని ప్రకటించడం తెలంగాణలోని ప్రతి వ్యక్తి గర్వపడేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు తంగేళ్ల రమేష్, కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, కొమ్ముల ఆది రెడ్డి, బత్తిని భూమయ్య, షాకీర్, పొన్నం శ్రీకాంత్,బొంగోని భూమా గౌడ్, కడకుంట్ల నరేష్, దువ్వాక రాజారెడ్డి, కొత్త పెల్లి గోపాల్, అశోక్, కాశ వేణి రాజేష్, గుండేటి ఆనందం, బొమ్మ కంటి నవీన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబర్ 9 :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ గొప్ప త్యాగశీలి అని టిపిసిసి నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు.సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన వేడుకలలో పాల్గొని కేక్ కత్తిరించి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ యూపీఏ పార్లమెంటరీ పార్టీ సోనియా గాంధీని నాయకురాలిగా ఎన్నుకున్నప్పటికీ భారతదేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న ఆ పదవిని తిరస్కరించి ,మన్మోహన్ సింగ్ పేరును సోనియా గాంధీ సూచించారని ప్రధాన మంత్రి పదవిని కూడా వదులుకున్న సోనియా గాంధీ గొప్ప త్యాగశీలి అని జువ్వాడి ఈ కృష్ణారావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుముల గంగాధర్, నయీమ్,మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కోరుట్ల మున్సిపల్ చైర్మన్ అన్నం అనిల్ మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం గ్రావి,అక్బర్,సంఘ



లింగం యతిరాజం నర్సయ్య, శ్రీరాముల అమరేందర్,తెడ్డు విజయ్, ఎడ్ల రమేష్,కటుకం దివాకర్, లక్ష్మీ నారాయణ,వసీద్,ముజ్బిత్, రహీం, బన్న రాజేష్,దశరథం,కాశిరెడ్డి వెంకటరెడ్డి, రియాజ్, సోగ్రాబీ, యాటం అరుణ్, ముత్యాల గంగాధర్,నజ్జు,వసీం,రషీద్, పెండెం రమేష్, సదుల వెంకటస్వామి, కిరణ్, శ్రీను, జిందం లక్ష్మీనారాయణ, రంగు సత్యనారాయణ నేముం భూమయ్య రమేష్ రిజ్వాన్ లక్ష్మణ్ కిరణ్ సమీద్ తదితరులు పాల్గొన్నారు.

# దోడ రంజిత్ రెడ్డి విజయం ఖాయం

**-ధర్మారం రంజిత్ ప్రభంజనం**
**-ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తా**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 09 :** ధర్మారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి దోడ రంజిత్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రచారం ప్రజల విజయయాత్రను తలపిస్తోంది. గడప గడపకు చేరుకుంటూ ఆయన చేస్తున్న ఆత్మీయ పరిచయం,ప్రజలతో సాగిస్తున్న రంజిత్ రెడ్డి మాటలు గ్రామంలో ఉత్సాహాన్ని నింపుతున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫుట్ బాల్ గుర్తుకు భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని గ్రామస్తులు స్పష్టంగా చెబుతు న్నారు.ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తాను. ప్రజలందరికీ అందుబాటులో ఉంటాను అని రంజిత్ రెడ్డి హామీ ఇస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన పలువురు లబ్ధిదారులు స్వయంగా ఆయన తరపున ప్రచారం చేయడం విశేషం.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అండతో అర్హులకు ఇంద్రమ్మ ఇండ్ల మంజూరు చేయించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ధర్మారాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలని సంకల్పించిన రంజిత్ రెడ్డి,"మీ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ గుర్తుకు వేయండి. సర్పంచ్గా గెలిపిస్తే గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి"అని గ్రామ ప్రజలను కోరారు.

# మల్లన్న అగ్నిగుండాలు

**-భక్తి శ్రద్ధలతో పట్నాలు, స్వామి వారి ఉరేగింపు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో మల్లన్న స్వామి అలయ పెద్ద పండుగ మహెూత్సవం యాదవ సంఘం ఆధ్వర్యంలో గత ముదు రోజులుగా సాగుతోంది. మంగళవారం అగ్నిగుండాలను ఏర్పాటు చేసి అగ్గవారి, పుజారుల సమక్షంలో ఉత్సవాలు జరిగాయి.భక్తులు మెదటీ రోజు భోనాలు,రెండవరోజు పట్నలు వేశారు. మల్లన్న స్వామి బ్రహ్మెూత్సవాల సందర్భంగా చివరి రోజు అగ్నిగుండాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు ఉత్సవ విగ్రహాలు తీసుకువచ్చి అగ్నిగుండాల వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు అనంతరం అర్చకులు ఉత్సవ విగ్రహాలను పట్టుకుని అగ్నిగుండాలు దాటిన అనంతరం భక్తులు అగ్ని గుండాలు దాటి మొక్కులు చెల్లించు కున్నారు.ఈకార్యక్రమంలో బస వారి సంఘం,భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో మెరిసిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి




**చురకలు, విలేఖరి,వెల్గటూర్, డిసెంబర్ 9 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి సిద్ధార్థ అభిమన్యు రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో అత్యంత ప్రతిభను కనబరిచి వెండి పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సతీష్ తెలిపారు. ఈనెల7న జగిత్యాల జిల్లా కేంద్రంపొన్నాల గార్డెన్‌లో 2వ రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి.సిల్వర్ మెడల్ సాధించిన సిద్ధార్థ అభిమన్యు ను, శ్రీ చైతన్య మోడల్ స్కూల్ విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేలా శిక్షణ ఇస్తుందని సతీష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు రాజేష్, సమత,వనజ,ఆండాళ్,రజిత, కళ్యాణి,సంధ్య, మల్లీశ్వరి, రజిత,అంజలి,మంజు భార్గవి,నవ్య,అనూష,సాహితి, శిరీష,కార్తిక, స్వప్న, సువర్ణ,శిరీష, మానస, అనిత పిల్లలు పాల్గొన్నారు.


## ఘనంగా విజయ్ దివస్ వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల డిసెంబర్ 9 :** కేసీఆర్ ఆమరణ దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ ను ప్రకటించిన డిసెంబర్ విజయ్ దివస్ను పురస్కరించుకొని పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్ర పటానికి సాలాభిషేకం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చావు నోట్లో తలపెట్టారని, ఆంపిన ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు ధైర్యసాహసం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు

**-జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్**




**చురకలు విలేకరి,బీర్పూర్,డిసెంబర్ 9 :** గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతం నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పీ రఘుచందర్ సూచనలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ తెలిపారు. మంగళవారం బీర్ పూర్ మండల కేంద్రంతో పాటు తుంగూరు గ్రామంలో పోలీస్ కవాత్తు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ సుధాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రజలం దరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ప్రలోభాలకు లోనుకావద్దన్నారు. ఏలాంటి సమస్యలున్నా డయల్ 100కు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ ఎస్ రాజు, రాయి కల్ ఎస్ఐ సుధీర్, సారంగాపూర్ ఎస్ ఐ గీతారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా గంగా గౌరీ శంకరుల కళ్యాణం

**-లోక కళ్యాణం కోసం శాంతి యజ్ఞం**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**అన్నప్రసాదం ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో గోదావరి నదిపై ఉన్న గంగా గౌరీ శంకరుల ఆలయంలో 23వ వార్షిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి మంగళవారం అర్చకులు ఓంకార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి అలయ మండపంలో లోక కళ్యాణం కోసం శాంతి యజ్ఞం నిర్వహించారు. అనంతరం గంగా గౌరీ శంకరుల ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు.కళ్యాణ మండపంలో వేదమంత్రో చరణ మధ్య కళ్యాణం నిర్వహించారు.మహిళలు అమ్మవారికీ స్వామివారికి ఓడి భియ్యం సమర్పించారు.అనంతరం ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. కాగా తహశీల్దార్ వరప్రసాద్,కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు,నాయకులు జువ్వాడి కృష్ణ రావు,ఎఎంసి చైర్మన్ లు కున గోవర్ధన్ లు పాల్గొని ప్రత్యేక పుజలు నిర్వహించారు.అనతరం పలువురిని అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో గంగమాత మల్లికార్జున దేవలయకమిటీ చైర్మన్ నాచుపల్లి రాజ్ కుమార్,దేవదాయశాఖ ఇఓ విక్రమ్ గౌడ్,గంగమాత దేవలయకమిటీ డైరెక్టర్ లు గుజ్జుల శ్రీనివాస్, గన్నరపు బాగ్య,చెర గంగాధర్,చిలుకూరు నడ్పి రాజన్న, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి చిన్న రాజన్న,ఉత్సవకమిటీ అక్కిన పెల్లి శంకర్, నల్లపు బుచ్చన,గాజే రాజన్న, బెల్లలా నరేష్,దాసరి గంగా నర్సయ్య,అవుట్ల సత్యం,అయ్యప్ప స్వాములు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

**-గ్రామాల్లో సుడా చైర్మన్ సుడిగాలి పర్యటన**
**-గత బిఆర్ఎస్ సర్కార్ సర్పంచులను మోసం చేసింది నిధులు ఇవ్వకుండా, విధులు నిర్వర్తించకుండా అవమానించింది**
**-కాంగ్రెస్ సర్కార్ సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుంది**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9 :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని 10 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. గత బిఆరెస్ సర్కార్ సర్పంచులను అవమానించిందని, నిధులు ఇవ్వకుండా విధులు నిర్వర్తించకుండా మోసం చేసిందని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుందని, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సుడా తరపున గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.. బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను నమ్మొద్దని, రెండేళ్ల ప్రజాపాలన చూసి కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు నిలబడాలని ఆయన కోరారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## విద్యావంతురాలికి ఒక అవకాశం ఇవ్వండి




**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 09 :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళ వారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు.ఇంటింటా ప్రజలను పలకరిస్తూ, ప్రత్యేకంగా యువత మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.గ్రామం అభివృ ద్ధి పథంలో నడవాలంటే విద్యావంతు రాలైన సర్పంచ్ అభ్యర్థి సంకె సుస్మిత రాకేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలి పించాల్సిన అవసరం ఉందని సంజయ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేస్తూ, పెంచుతా మన్న 2,500 రూపాయల హామీ, తులం బంగారం పథకం వంటి వాటిని అమలు చేయలేదని విమర్శించారు. పథకాలు ప్రకటిస్తారే కాని,అవి ప్రజలకు అందేలా చేయడం లేదు. మహిళలకు చీరల పంపిణీ కూడా సగం మందికే జరిపారు. మీ చీరల పంపిణీ ఏమైందో ప్రజలు ప్రశ్నించాలి అని అన్నారు.

# ప్రచారంలో బిజెపి నేతలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 09 :** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది.చివరి రోజు సందడరేగా బిజెపి సర్పంచ్ అభ్యర్థి సంకు నరేందర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బ్యాట్ గుర్తుకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ నాయకులు విట్టల రాజేందర్, బర్కం సతీష్, బ్యాగ వెంకటేష్, బండ్ల సతీష్, శంకర్ రాకేష్, వినయ్, మధు కోరుట్ల బిజెపి నాయకులు ఇందూరి సత్యం, సంకు సుధాకర్,మహేష్, అంబల్ల సుదర్శన్,ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్,గిన్నెల శ్రీకాంత్, మాడవేణి నరేష్,ఓంప్రకాష్, సాయి, సంతోష్, కంఠం శ్రీనివాస్ తదితరులు ప్రచారం లో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 9 :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరగనున్న ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు చేపట్టాలని,ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం గండి హనుమన్ చెక్పోస్టును సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి డిఎస్పీ రాములు,మెట్పల్లి సీఐ అనిల్ కుమార్,ఎస్ఐలు కిరణ్ కుమార్,అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ఏర్పాటు



**చురకలు విలేకరి,రాయికల్,డిసెంబర్ 9 :** గ్రామపంచాయతీ రెండో విడత ఎలక్షన్‌లో భాగంగా ఉద్యోగ,ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ను రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు.ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వో వేణుమాధవ్, సి ఓ గాజంగి రాజేశం, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్‌నగర్ సర్పంచ్‌గా ముక్కెర నర్సు లింబాద్రిని గెలిపించండి

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల,డిసెంబర్ 09 :** కోరుట్ల మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ముక్కెర నర్సు లింబాద్రి ఇంటింటా ప్రచారంలో రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.గ్రామ అభివృద్ధి కోసం జువ్వాడి సహకారంతో అన్ని విధాల పనులు చేపట్టే బాధ్యత లింబాద్రి తీసుకుంటారని తెలిపారు.ఎల్లప్పుడూ లింబాద్రికి తమ సహాయ సహకారాలు ఉంటాయని కృష్ణారావు హామీ ఇచ్చారు.గ్రామస్తులందరూ తమ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుకు వేసి లింబాద్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**-తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా**

**-కాంగ్రెస్ నేతలు దొమ్మాటి సాంబయ్య, బొచ్చు చందర్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ డిసెంబర్ 09 :**

కాంగ్రెస్ పార్టీ అధినేత, పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పిసిసి మాజీ ఉపాధ్యక్షులు దోమ్మటి సాంబయ్య, హనుమకొండ కాంగ్రెస్ సేవాదాల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ హాజరయ్యారు.మొదట కేక్ కట్ చేసి హనుమకొండ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ పార్టీ అధినేత అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నామని వారు ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తు, ప్రజల, పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచం లోనే ఒకే ఒక్క కుటుంబం మొత్తం కూడా దేశం కోసం హత్యలకు గురైనారని,వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు.అలాంటి కుటుంబం లో నుంచి వచ్చిన సోనియా గాంధీని బీజేపీ నాయకులు ఎన్నో సార్లు అపనిందలు,అవమానాలు చేసిన నిలదొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మెట్టినింటికి వచ్చి గాంధీ వారసత్వం ఎలా వుంటదని అవహేళన చేసిన మూర్ఖులు బీజేపీ నాయకులు. ఆనాడు దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు కూడా మన్మోహన్ సింగ్‌ను ప్రధానిగా చేసిన నాయకురాలు సోనియా గాంధీ అని బొచ్చు చందర్ అన్నారు.దేశంలో రూపాయి పతనం, ఇండిగో విమానాల రద్దును ప్రజల నుంచి ప్రజల తప్పుదోవ పట్టించేలా ప్రధాని మోడీ నెహ్రూను విమర్శించడం సరికాదన్నారు. దేశంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభం పై బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దుమ్మటి కవిత, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లక్కపేట మామునూరి రాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ క్రాంతి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు నిట్టె బాలరాజ్, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ధూమాల కిషోర్, మాజీ వార్డ్ మెంబర్ దుమ్మాటి శ్రీనివాస్, చార్లెస్ దొమ్మాటి దాస్ యూత్ కాంగ్రెస్ అల్లం శ్రీరామ్, అల్లం సత్యనారాయణ, అల్లం రామరాజు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 09 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గున్నాడి రాంరెడ్డి జిల్లా



కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ భాయ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,సర్పంచ్ అభ్యర్థి ఎరుపుల శ్రీనివాస్,నాయకులు పందిర్ల లింగంగౌడ్,సూడిది రాజేందర్ బండారి బాల్ రెడ్డి,ఎడ్ల రాజ్‌కుమార్,షకీల్, మెండే శ్రీనివాస్ యాదవ్,పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్,గులిపెల్లి ప్రతాపరెడ్డి,ద్యాగం నారాయణ అఫ్జల్ బాయ్,బీపేట రాజకుమార్,అంతేర్పుల గోపాల్,భీపేట రాజ్ కుమార్,పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, ద్యాగం లక్ష్మీనరసు,ఇలియాస్ బాబా, రామచందర్ నాయక్ పాల్గొన్నారు.

## మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**-ఐదు వార్డులు కూడా ఏకగ్రీవం**



**చురకలు విలేఖరి,వీణవంక డిసెంబర్ 09 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్‌గా కలకొండ సరోజన మధుకర్ రెడ్డి ఏకగ్రీవమయ్యారు.హుజురాబాద్ డివిజన్ లోనే ఏకైక ఏకగ్రీవ గ్రామ పంచాయతీగా మల్లన్నపల్లి నిలిచింది.సర్పంచ్‌తో పాటు ఐదు వార్డులు ఏకగ్రీవం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఇటీవల కొత్తగా గ్రామ పంచాయతి ఏర్పడగా రెండో సర్పంచ్‌గా సరోజన ఏకగ్రీవం కావడం విశేషం. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ..ప్రజల సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా ఊరి ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి తొడ్పాతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యామపుర్ సర్పంచ్ నాగేష్‌కు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామపుర్ గ్రామ సర్పంచ్ గా ఎకగివం గా ఎన్నికైన కనుక నాగేష్ ను మంగళవారం వేములకుర్తి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న, మాజీ డిసిసిబి ఉపధ్యక్షుడు పెంట లింబద్రి,నాయకులు మెర్గాడి గంగరెడ్డి,కోంపెల్లి మహెంధర్ రావు,గుజ్జె గంగాధర్, దోనికెన రాజేష్,ఎడిపెల్లి మురళి, గుమ్మల నరేష్,గుడ్ల నాగరాజు, ఎడిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల నిధులతో హుస్సేన్ నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

**-ఎంఐఎం బలపరిచిన అభ్యర్థిని మౌన్నీసా బేగంను గెలిపించండి**

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ ప్రచారం**





**చురకలు ప్రతినిధి, మల్లాపూర్, డిసెంబర్ 09 :** ఎంఐఎం పార్టీ అభ్యర్థిని మౌన్నీసా బేగం సయ్యద్ హుస్సేన్ ను గెలిపిస్తే సుమారు కోటి రూపాయల నిధులతో చిన్న గ్రామమైన హుస్సేన్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టే బాధ్యత ఎంఐఎం పార్టీ తీసుకుంటుందని, ఆ పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, గ్రామ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని మల్లాపూర్ పరిధిలోగల హుస్సేన్ నగర్ హుస్సేన్ నగర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలంటే ఎంఐఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మౌన్నీసా బేగం హుస్సేన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం హుస్సేన్ నగర్ గ్రామంలో ఎంఐఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మౌన్నీసా బేగం తరపున గులాం అహ్మద్ హుస్సేన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ మౌనిసా బేగంను గెలిపిస్తే చిన్న గ్రామపంచాయతీ అయినా హుస్సేన్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించే బాధ్యత ఎంఐఎం పార్టీ దేనన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి జిల్లాకు సంబంధించిన మంత్రి సంబంధిత ఎమ్మెల్యేతో మాట్లాడి హుస్సేన్ నగర్ గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తామన్నారు ఈ గ్రామానికి నిర్మల్ పురస్కారం అవార్డుతో పాటు శుభ్రం అవార్డు 100% పారిశుధ్యనికి సంబంధించిన అవార్డులను సైతం బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితో వచ్చేట్లు చూస్తామన్నారు ఎక్కువ శాతం నిధులను మంజూరు చేయించి జగిత్యాల జిల్లాలోని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే బాధ్యతను ఎంఐఎం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గతంలో గ్రామపంచాయతీని ఏకగ్రీవం చేస్తే 10 లక్షల ప్రోత్సాహకం ఇస్తామని ఆనాడు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడైనా మౌనిస బేగం ను గెలిపిస్తే సుమారు కోటి రూపాయలతో గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో సంక్షేమం అభివృద్ధి పథంలో తీసుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి నాయకులు అఖీల్, అబ్దుల్ రఫీ, వాజిద్, సుమేర్, రహీం, షెహబాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలే లక్ష్యం

**- పెద్దపల్లి జోన్ పోలీస్ సిద్ధం :**
**పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 9 :** మొదటి విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మంథని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్ పూర్,మండల ప్రజా పరిషత్ కార్యాల యం రామగిరిలలో పోలింగ్ సామగ్రి పంపిణీ చేపట్టనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఈ రోజు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ సిబ్బందికి సరఫరా అయ్యే బ్యాలట్ బాక్సులు, సీల్ మెటీరియల్, స్టేషనరీ, సెక్యూరిటీ కవర్ తదితర అంశాలపై అధికారులు వివరాలు ఇవ్వగా,డీసీపీ పలు సూచనలు చేశారు.ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్,రిసీవింగ్ సమయంలో ఎలాంటి గందరగోళం లేకుండా పోలీసులు, రేవెన్యూ శాఖ పరస్పర సమన్వయంతో పని చేయాలంటూ డీసీపీ ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ అందజేతలో, పోలింగ్ కేంద్రాలకు చేరడానికి ఏ ప్రాంతానికి ఎంత సమయం పడుతుం దో ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిదంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద 24 గంటల నిఘా, పోలీసు పికెట్, సీసీ కెమెరా పర్యవేక్షణ ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను లోనికి రానివ్వకూడదనీ, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలి అని ఆదేశించారు. నిష్పాక్షిక, ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి పోలీసులు పూర్తిగా సిద్ధంగా ఉన్నారనీ ప్రజలు, అభ్యర్థులు,ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు పోలీస్ వారికీ సహకరించాలి అని డీసీపీ పిలుపునిచ్చారు.డిసిపి వెంట మంథని సీఐ బి.రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని ఎస్ ఐ రమేష్,రామగిరి ఎస్ఐ శ్రీనివాస్,కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గునుకులపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**-సర్పంచ్ అభ్యర్థి జర్నలిస్ట్ గాదె రఘునాథరెడ్డి హామీ**





**చురకలు విలేఖరి చిగురుమామిడి డిసెంబర్ 9 :** కూనచ్చులపల్లె, గునుకులపల్లె,బోటిమీదిపల్లె, అరుకాలపల్లె ప్రజల ఆశీర్వాదాలతో ప్రజాసేవే పరమావధిగా సర్పంచ్ అభ్యర్థిగా గ్రామాభివృద్ధి ప్రజాసంక్షేమం, అవినీతి రహిత పాలనే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న గాదె రఘునాథ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించగలరని ప్రార్థన.గ్రామ పెద్దలు,అక్కాచెల్లెలు, అన్నదమ్ములకు నా విన్నపం.మీ అమూల్యమైన ఓటును బ్యాటు ( ) గుర్తుపై వేసి ఆశీర్వదించండి.

**అభివృద్ధి ప్రణాళిక**

వీధి దీపాల పునరుద్ధరణ, నిర్వహణ.గునుకులపల్లె, కూనచ్చులపల్లె, అరుకాలపల్లె మూడు గ్రామాలకు కలిపి రోడ్డు పునరుద్ధరణ.మూడు పల్లెల్లో వినాయక మండపాలకు అవసరం అయిన చోట శాశ్వత మండపం నిర్మించి,ఆ మండపాలకు కరెంట్ సౌకర్యం,పూజా,నిమజ్జన ఏర్పాట్లను నా సొంత పర్యవేక్షణలో నిర్వహిస్తాను. మహిళా సంఘాలకు శాశ్వత భవనం నిర్మించి,గర్భవతులు,బాలింతలకు అవసరం అయిన అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా నిర్మిస్తాను.మన గ్రామానికి CAని (మహిళా గ్రూపులకు) మన గ్రామ మహిళనే నియమిస్తాను. కోతుల నియంత్రణకు ప్రణాళిక.ప్రతి పల్లెలో స్మశాన వాటికలు నిర్మిస్తానని హామీ ఇస్తున్నా.కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాను.గ్రామంలో ఉచితంగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయిస్తాను.గ్రామపంచాయతీ తరఫున బోర్లు వేయించి ప్రతి ఇంటికి నల్లా సౌకర్యం కల్పిస్తాను.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చేస్తాను.ఉపాధి హామీ పథకంలో మన గ్రామానికి చెందిన వ్యక్తిని ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమి స్తాను.గ్రామంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఫించన్లు మంజూరు చేపిస్తాను.గ్రామానికి వచ్చే నిధుల లెక్కలను గ్రామసభ నిర్వహించి ప్రజల కు జవాబుదారీతనంగా ఉంటానని వాగ్దానం చేస్తున్నాను.ఇప్పటికే అనేకానేక మండల,జిల్లా స్థాయి టోర్నీలు నిర్వహించి క్రీడాకారులకు చేయూతనిచ్చిన అనుభవంతో మన గ్రామంలో ప్రతిభ ఉన్న ప్రతి క్రీడాకారునికి ఆటకు కావాల్సిన సామగ్రిని,వారి ఖర్చులను భరిస్తానని హామినిస్తున్నా.లక్ష్మీ ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున సేవా కార్యక్రమాల నిర్వహణ.. పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ, మీ సేవ ద్వారా గ్రామాభివృద్ధికి చేదోడు, వాదోడుగా ఉన్న నాకు ప్రజా సమస్యలపై అవగాహన వాటి పరిష్కారానికి ఏం చేయాలో తెలుసని మీకు సవినయంగా మనవి చేసుకుంటున్నాను.బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రఘునాథ్ రెడ్డి కోరుతున్నారు.

# తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

**-నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచారం బంద్**
**-ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు మద్యం దుకాణాలు మూసివేత**




**చురకలు ప్రతినిధి,కరీంనగర్, డిసెంబర్ 9 :** కరీంనగర్ జిల్లాలో ఈనెల 11వ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే చొప్పదండి, గంగాధర, రామడుగు,కరీంనగర్ రూరల్, మరియు కొత్తపల్లి అనే ఐదు మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు.ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు.నిషేధాజ్ఞల అమలు: ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి అమలు లోకి వస్తాయి.ఐదుగురు లేదా అంత కంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం.

**మద్యం దుకాణాలు బంద్:**

ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.పోలింగ్ వివరాలు: పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది.

**ఓట్ల లెక్కింపు:**

పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయంత్రం ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల వెల్లడి జరుగుతుంది.

## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సుందిళ్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (సుందిళ్ల) డిసెంబర్ 9 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో సుందిళ్ల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని సుందిళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి ముసుగుల నరేందర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు ఆయన సుందిళ్లలో తమ అనుచరులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి శ్రీధర్ బాబు నియమించడం జరిగిందని అన్నారు.ఆయన ఆశలను అడియాసలు చేయకుండా గెలిచినా అనంతరం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.మిగిలిపోయిన పనులకు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నిధులు కేటాయించేలా ఆయనతో మాట్లాడి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. మిగిలిపోయిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, త్రాగునీటి సమస్య వంటివారికి పూర్తిగా పరిష్కార మార్గం చూపుతానని నరేందర్ రెడ్డి అన్నారు. సుందిళ్ల ఘాట్ వరకు రానున్న పుష్కరాల్లో పూర్తిస్థాయిలో రోడ్డు వేయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదమే తమకు కావాలి అని పేర్కొన్నారు.

## "ఓటే భవితకు బాట" ఆడియో సీడీ విడుదల చేసిన కలెక్టర్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9 :** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కంసాని ఉదయ ప్రకృతి ప్రకాష్ నిర్మించిన ఓటే భవితకు బాట ఆడియో సిడిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానమైనదని,ప్రజల చేతిలో ఆయుధమైని అన్నారు.ఈ పాటలను రచించిన తెలంగాణ సాంస్కృతి సారధి పాటల రచయిత ప్రకృతి ప్రకాష్ ఆలపించిన కంసాని ఉదయ,ప్రకృతి ప్రకాష్‌ను అభినందించారు.

## కొండాపూర్ గ్రామ సర్పంచ్గా తాటిపర్తి రాజవ్వ



**చురకలు విలేకరి, ఎండపల్లి, డిసెంబర్ 9 :** ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవమైంది. గ్రామ సర్పంచి నామినేషన్ దాఖలు చేసిన ప్రత్యర్థి పోటీ నుండి తప్పుకోవడంతో తాటిపర్తి రాజవ్వ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి వెల్లటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటిపర్తి శైలేందర్రెడ్డి మాతృమూర్తి తాటిపల్లి రాజవ్వ గ్రామ సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటిపర్తి రాజవ్వ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# పేదల మనిషి సమద్ నవాబ్ ఇకలేరు

**-ప్రజా నాయకుడిని, పేదల సేవకుడిని కోల్పోయాం**
**-సంతాపం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇదారా ఏ ఖాదిమానే మిల్లత్ సెక్రటరీ అబ్దుల్ సమద్ నవాబ్ హఠాన్మరణం చెందారు. మంగళవారం రాత్రి హైదరాబాద్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సమద్ నవాబ్ భౌతిక కాయాన్ని కరీంనగర్ తీసుకు వస్తున్నారు. బహుశా బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహిస్తారని సమాచారం. కాగా సమద్ నవాబ్ బైపాస్ రోడ్ ముస్లిం స్మశాన వాటిక సాధనకు, మస్జిద్ అఫ్జల్ బియాబాని నిర్మాణం కోసం అలుపెరుగని కృషి చేశారు. కరోనా ఆపత్కాలంలో కోవిడ్19 లో మరణించిన మృతులకు గుసుల్, అంత్యక్రియలు చేయడంతో పాటు అనేకమైన సేవలు అందించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ వ్యవస్థాపకుల్లో సమద్ నవాబ్ ఒకరు. అంజుమన్ తరఖీ ఉర్దూ, అంజుమన్ ఇస్లామీయ కాంప్లెక్స్ వంటి ఉమ్మడి జిల్లాలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం అనేకమైన ఉద్యమాలు చేశారు. ముస్లింల పాలిట సేవకుడిగా, ఇస్లాం ధర్మ పరిరక్షణ కోసం సమద్ నవాబ్ చేసిన కృషి చిరస్థాయిగా గుర్తుండేట్లు చిరస్మరణీయంగా సేవలు అందించారు. మర్కజి మిలాద్ కమిటీ కార్యదర్శిగా ఇలా ఎన్నో స్వఛ్ఛంద సంస్థలకు తనదైన శైలిలో సేవలు అందిస్తూ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించారు. కరీంనగర్ పట్టణంతోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సమ్మద్ నవాబ్ అంటే తెలియని వారు ఉండరంటే అతియోశక్తి కాదు. ఇదారా ఎ ఖాదిమానే మిల్లత్ పేరిట స్వఛ్ఛంద సంస్థను స్థాపించి, ధనికుల వద్ద నుంచి విరాళాలు సేకరించి స్థాపించి పేద వితంతువులను గుర్తించి వారికి నెలవారి పెన్షన్ ఇచ్చి తోడ్పాటు అందించడం, పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ సెంటర్ లను ఏర్పాటు చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుపేదలకు బ్లాన్కెట్లను పంపిణీ చేయడం, శిక్ష అనుభవిస్తూ జైలులో మగ్గుతున్న పేద ఖైదీలను విడిపించడం, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు మెడికల్ ఖర్చులను అందించడం వంటి కార్యక్రమాలు కమిటీ ద్వారా చేపట్టారు. ఇలా చెప్పుకుంటూ పోతే సమద్ నవాబ్ చేపట్టిన ఎన్నో సామాజిక కార్యక్రమాలు వ్రాయలేనివి చెప్పలేనివి ఎన్నో ఉన్నాయి. ఇక కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి అంచెలంచెలుగా టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వరకు ఎదిగారు. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తాను చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవిని ఆశించినప్పటికీ ప్రభుత్వ పెద్దల సహకారం లేక భంగపాటుకు గురయ్యారు. దీంతో సమద్ నవాబ్ అభిమానుల్లో కొంత నిరాశ నిస్పృహ కనిపించింది. కాగా సమద్ నవాబ్ మృతి పట్ల ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సంతాపం వ్యక్తం చేశారు పేద ప్రజల సేవకుడని ప్రజా నాయకుడిని కోల్పోయామని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు సమద్ నవాబ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయ ఉద్యమాల్లో

# టిఆర్టిఎఫ్ పాత్ర కీలకం



**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 9 :** ఉపాధ్యాయ ఉద్యమాల్లో టిఆర్టిఎఫ్ పాత్ర కీలకమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం టిఆర్టిఎఫ్ 80వ అభ్యుదయ ఉత్సవ కరపత్రాలను సంఘ నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయులకు ఉపయోగపడే ఎన్నో జీవోలను తీసుకరావడంలో టిఆర్టిఎఫ్ కీలక పాత్ర పోషించిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్కుడు కటకం రమేష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజబింకార్ గోవర్ధన్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి భీమయ్య,ధర్మపురి మండల టిఆర్డిఎఫ్ అధ్యక్షులు బండారి సతీష్, ప్రధాన కార్యదర్శి మేరుగు రమేష్, జిల్లా బాధ్యులు కాసర్ల వెంకటరమణ,సాదు శ్రీకాంత్,వోజ్జల నుహేష్,మండల బాధ్యులు ఈశ్వరుడు సందరికరి రాజేష్,గొల్లపల్లి మండల టిఆర్టీఎఫ్ మండల బాధ్యులు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మండలంలో..

# 20 పంచాయతీలు 81 మంది సర్పంచ్ అభ్యర్థులు

**-196 వార్డులకు 30 ఏకగ్రీవం**
**-166 వార్డులకు 430 మంది పోటీ**





**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 9 :** హుజురాబాద్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ మంగళవారం సాయంత్రంతో ముగిసింది. మొత్తం 20 గ్రామాల్లో 20 పంచాయతీలకు గానూ 149 మంది నామినేషన్లు వేయగా 35 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. కాగా చివరకు 81 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇక 196 వార్డులకు గానూ 552 మంది అభ్యర్థులు నామినేషన్లు మొదట వేశారు. ఇందులో 30 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.మిగిలిన 166 వార్డులకు 430 మంది బరిలో నిలిచారు.ఏదిఏమైనా చాలా పంచాయతీల్లో ఏకగ్రీవానికి ప్రయత్నించినప్పటికీ ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఎన్నికలు అన్ని గ్రామాల్లో అనివార్యం అవుతున్నాయి. 30 వార్డుల్లో ఏకగ్రీవం అయిన దృష్ట్యా ఆ వార్డుల్లో ఓటర్లు కేవలం సర్పంచ్ ఎన్నిక కు మాత్రమే ఓటు వేయనున్నారు. మిగతా వార్డుల్లో రెండు బ్యాలెట్లు అంటే ఇటు సర్పంచ్, అటు వార్డ్ మెంబర్ కు ఓటు వేయాల్సి ఉంటుంది. 17న ఎన్నిక జరగనున్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఇక ప్రచారం ఉధృతం చేయనున్నారు.

# డామిట్..కథ అడ్డం తిరిగింది..!!

**-ఏకగ్రీవం అనుకుంటే.. పోటీ తప్పలేదు**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవమేనని అందరూ అనుకున్నారు. కానీ డామిట్ కథ అడ్డం తిరిగింది.. అన్నట్టుగా జరిగింది. మొదట సర్పంచిగా పోటీకి తన సతీమణిని పెట్టాలని ఓ కాంగ్రెస్ నేత ముందుకు వచ్చాడు. అందరితో చర్చలు జరిపాడు. గ్రామాభివృద్ధికి రూ. 25 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. అయితే.. ఈ విషయాన్ని సైలెంట్ గా ఉంచితే బాగుండేది. కానీ పబ్లిసిటీ ఎక్కువైంది. ఇది కాంగ్రెస్ కోటలోకి ఎలా వెళ్తుందని సవాల్ గా తీసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు కూడా పై నుండి వచ్చిన ఒత్తిడితో నామినేషన్లు వేశారు. దీంతో ఇక్కడ పోటీ అనివార్యం అవుతోంది. మంగళవారం సాయంత్రం వరకు ఉపసంహరణకు సదరు నేత ప్రయత్నం చేసినా.. ఉపసంహరణకు పోటీదారులు ససేమిరా అన్నట్లు తెలుస్తోంది. నిజానికి ఇక్కడ కాంగ్రెస్ నేత సతీమణికే గెలుపు అవకాశాలున్నాయి. కానీ సైలెంట్ గా ఉంటె.. రూ. 25 లక్షలతో ఏకగ్రీవం అయి టెన్షన్ లేకుండా ఉండేది. కానీ ఇప్పుడు ఎన్నిక అనివార్యం కావడంతో గ్రామా నాయకులను, కులసంఘాలను అందరిని మేనేజ్ చేయాల్సి వస్తోంది. వెరసి అంతకన్నా ఎక్కువే ఖర్చయ్యే అవకాశం ఏర్పడింది. గోటితో పోయేది గొడ్డలిదాకా వచ్చిందని రాజకీయ సర్కిళ్లలో వెంకట్రావుపల్లి వ్యవహారాన్ని చర్చించుకోవడం కనిపించింది.



# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9 :** అవినీతి రహిత సమాజం మనందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.అవినీతి వ్యతిరేక దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. అవినీతిని నిరోధిస్తామని అధికారులు, ఉద్యోగులు కలెక్టర్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ కృష్ణకుమార్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.